నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
బుధవారం 21 జనవరి 2026 పేజీలు 8

## రాష్ట్రానికే ప్రకాశం ఆదర్శం

- ఎస్ఐఆర్-2026లో అద్భుత పనితీరుపై ప్రత్యేక అవార్డు
- కలెక్టర్ రాజాబాబు పనితీరుకు దేశస్థాయి గుర్తింపు
- ఓటర్ల మ్యాపింగ్‌లో ప్రకాశం జిల్లాకు జాతీయ గుర్తింపు
- బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ 2025కు ప్రకాశం జిల్లా ఎంపిక
- జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున విజయవాడలో పురస్కారం ప్రదానం



ఓటర్ల జాబితా స్వచ్ఛతే ప్రజాస్వామ్యానికి పునాది అన్న నినాదాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చిన ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు మరోసారి తన పరిపాలనా ప్రతిభను నిరూపించుకున్నారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) 2026లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో చూపిన విశేష చొరవ, వినూత్న విధానాలకు గాను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆయనను బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్స్2025కు ఎంపిక చేసింది.

8 లో...



# జనార్ధన్‌కు జనం జేజేలు





- అట్టహాసంగా దామచర్ల జన్మదిన వేడుకలు
- తూర్పునాయుడుపాలెంలో ప్రత్యేక పూజలు
- తల్లిదండ్రుల ఆశీర్వాదాలతో జన్మదిన శుభారంభం
- వళ్లూరమ్మ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు
- జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు

4,5 లో...

## వ్యవసాయ సీజన్ నాటికి సబ్‌స్టేషన్ల నిర్మాణం



- రూ.4 కోట్లతో విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన
- రూ.6 కోట్లతో నిర్మించిన బిటి రోడ్డు ప్రారంభం
- త్వరలో డివిజనల్ ఇంజినీర్ కార్యాలయం ప్రారంభం
- అయ్యవారిపల్లెలో బస్‌షెల్టర్ ప్రారంభం
- ఇచ్చిన హామీ మేరకు బిటి రోడ్డు, సబ్‌స్టేషన్ నిర్మాణం
- విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 6 వేల కోట్ల వ్యయంతో విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని పేర్కొన్నారు. లో ఓల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ. 800 కోట్లతో ఇప్పటివరకు 250 సబ్ స్టేషన్లను నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే వ్యవసాయ సీజన్ నాటికి జిల్లాలోని అన్ని సబ్ స్టేషన్ల నిర్మాణం పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖపై రూ. 30 వేల కోట్ల భారం మోపిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం ట్రూ డన్ విధానంలో 13 పైసలు తగ్గించిందని స్పష్టం చేశారు. అంతేగాకుండా ఇటీవల ప్రజల మీద భారం పడకుండా డిస్కంలకు రూ. 4 వేల కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. మంగళవారం నాడు మార్కాపురం జిల్లా, కనిగిరిలో స్థానిక శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డిలతో కలిసి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా కనిగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల రూ. 1.30 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అలాగే పీ.సీ పల్లి మండలం, మురుగుమ్మిలో రూ. 4 కోట్లతో నిర్మించనున్న



మిగతా 8లో



## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా సరఫరాపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వ్యవసాయ – దాని అనుబంధ రంగాలు, పరిశ్రమలు, పంచాయతీరాజ్ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంపై మండల స్థాయి అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు సేవా కేంద్రాలు, సొసైటీలు, ప్రైవేటు విక్రయదారుల ద్వారా పూర్తిస్థాయిలో రైతులకు అవసరమైన మేరకు యూరియా, ఇతర ఎరువులను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందన్నారు. ఇవి రైతులకు చేరటంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు దిశా నిర్దేశం చేశారు. దగ్గరుండి రైతులకు అందించాలని, సంబంధించిన ఫోటోలను తనకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.

పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని (మార్కాపురం జిల్లా) హార్టికల్చర్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం దృష్టి సారించినందున క్షేత్రస్థాయిలో ఈ దిశగా చర్యలను ముమ్మరం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**సూర్యప్రతినిధి, బాపట్ల**

శాంతి, అహింసలకు ప్రతిరూపం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. మాఘ శుద్ధ విదియ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించు కొని మంగళవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి అమ్మవారిని స్మరిం చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ వృత్తాంతం భారతీయ సంస్కృతిలో ఒక అద్వితీయ ఘట్టమని, అది సమాజానికి శాంతి మరియు అహింసల మార్గాన్ని బోధిస్తుందని తెలి



పారు. లోక కళ్యాణం కోసం, స్త్రీజాతి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం అమ్మవారు చేసిన త్యాగం నేటి కాలానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన వివరించారు. ముఖ్యంగా ఆయుధాల ద్వారా వచ్చే విజయం కంటే, ఆత్మబలంతో సాధించే అహింసా మార్గమే శ్రేష్ఠమని అమ్మవారు ఆనాడే నిరూపిం చారని కొనియాడారు. విష్ణువర్ధనుడి బలప్రయో గాన్ని ఎదిరించడంలో అమ్మవారు చూపిన ధైర్యం, యుద్ధం వల్ల జరిగే రక్తపాతాన్ని నివారించేందుకు ఆమె ఎంచుకున్న ఆత్మార్పణ మార్గం సామాజిక శాంతి పట్ల ఆమెకు ఉన్న చిత్తశుద్ధిని చాటిచెబుతు ందని తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహి ంచే ప్రతి ఒక్కరు సమాజం పట్ల సేవాభావంతో వ్యవహరిస్తూ, ప్రజల రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి. శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ పి. విజయసారధి, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దిన్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ కె. భుజంగరావు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన



నగరం, మేజర్‌న్యూస్: ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టిడిపి నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు. నగరం మండలం కారంకివారిపాలెంలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ 82.8 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంకు మరియు పైప్ లైన్ నిర్మాణానికి మంగళవారం శివప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ జనసేన పిఓసి మత్తి భాస్కరరావు, తాసిల్దార్ నాంచారయ్య, ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు, సంఘం డైరీ డైరెక్టర్ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు చింతల సుబ్బారావు, జడ్పిటిసి సభ్యులు మాన్యం నాగమణి, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, మాజీ జెడ్పిటిసి మేకా శివరామకృష్ణ, నాయకులు లుక్కా గుడారంకయ్య, వైవిఎన్ ప్రసాద్, చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ముప్పాళ్ళ గ్రామంలో నేత్రదానం జరిగి ంది. గ్రామానికి చెందిన పెంట్యాల వెంకటే శ్వర్లు (80) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు ముందుకువచ్చారు. రోటరీ అవయవదాన కమిటికి సమాచారం అందించారు. దీంతో వారు గుంటూరు శంకర కంటి వైద్యశాలకు సమాచారం అందించారు. శంకర కంటి వైద్యశాల వైద్యులు ముప్పాళ్ళ గ్రామానికి వచ్చి వెంకటేశ్వర్లు కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా దాత కుమార్తెలు సుబ్బాయమ్మ, పార్వతి ,ఇంద్రమ్మ, కుటుంబ సభ్యులను అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహన్రావు, జెట్టి స్వామి, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బలగం కోటేశ్వరావు, అలవల రాఘవరెడ్డి, కోశాధికారి గోరంట్ల నాగేశ్వరరావులు అభినందించారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల సాయం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన చిన్నగంజాం లో పచ్చ కామెర్ల వ్యాధితో బాధప డుతూ మృతి చెందిన మేడికొండ జైశీలరావుకు పూ ర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. 1991-92 పదో తరగతి కి చెందిన పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మృతిని భార్య స్వప్నకు 26,500 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా దాతలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్ కె. నాయబ్ రసూల్, ఎం. స్టాన్లీ పాల్గొన్నారు.




## కుంకలమర్రు పాఠశాల విద్యార్థులకు దాతలు చేయూత

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామం లోని ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ఈదర ఏసుదయమ్మ జ్ఞాప కార్థం భర్త చెరుకూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఈదర కృపావరం విద్యార్థులకు ఒక పూట అల్పాహారాన్ని ప్రతిరోజు అందిం చేందుకు ముందుకు వచ్చారు. కార్యక్రమాన్ని మంగళవారం ఎంఈఓ సత్యనారాయణ, వెంకటేశ్వర్లు చేతు మీదగా ప్రారంభించారు. విద్యార్థులకు ప్రతిరోజు ఒక పూట అల్పాహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన కృపావరం ను ఎంఈఓ లు అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బాల ప్రసాద్ హెచ్ఎం సుభారాణి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన ఎస్సై పులి గోపి



పర్చూరు, మేజర్ న్యూస్: నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పులి గోపి మం గళవారం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ను మర్యా దపూర్వకంగా కలిశారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా కందులు విక్రయం



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: వ్యవసాయ అధికారి ఆబ్దుల్ రఫీక్ బేస్తవారిపేట మండలంలోని జేసీ అగ్రహారం, మల్లాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ కొనుగోలు ధర ఎనిమిది వేల రూపాయలు గా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని కావున రైతులందరూ కంది పంటను ప్రభుత్వ కొను గోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చునని తెలియజే శారు. కంది పైరు వేసిన ప్రతి రైతు వారికి సంబంధించిన సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేయడం జరిగింది. రబీ 2026 ప్రస్తుత సీజన్లో వంటలు వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, వ్యవసాయ విస్తర ణాధికారి ఎన్.ఆది గణేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది హరిబాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలి: ఇన్‌ఛార్జి తహసీల్దార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 25వతేది ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో సూపరవైజర్లు,బూత్ స్థాయి అధికారులు ఘనంగా నిర్వహించాలని మండల ఇంచార్జి తహశీల్దార్ కె.వి.ప్రసాద్ సూచించారు.మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని పోలింగ్ కేంద్రాల సూపరవైజర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి తహశీల్దార్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి అర్హత కలిగిన ప్రతిఒక్కరికి ఓటరుగా నమోదు చేయాలని అదేవిధంగా ఓటర్ల సవరణలు మార్పులు చేర్పులు సంబందిత ఓటరు ద్వారా దరఖాస్తు తీసుకుని పరిశీలించాలని జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించి భారత ఎన్నికల సంఘం నియమాలు నిబంధనలను వివరించి ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ కె వి.ప్రసాద్, సూపరవైజర్లు, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్‌కు శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణ బీజేపీ ఆఫీస్‌లో భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవం అయిన నితిన్ నబిన్‌కు శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు భవనాశి వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ ప్రకాశము జిల్లా, మార్కాపురం జిల్లా, గిద్దలూరు అసెంబ్లీ, గిద్దలూరు పట్టణ బీజేపీ నాయకులు అందరి తరుపున శుభాకాంక్షలు తెలుపుతూ నాలుగు పర్యాయాలు బీహార్ రాష్ట్రము నుండి ఎంఎల్ఎ భారతీయ జనతా పార్టీ తరుపున గెలుపొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్‌సి మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, మాజీ జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పురీ శ్రీనివాసులు, రాజగోపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరావు, రంగ స్వామి దేవస్థానం బోర్డు మెంబెర్ కొప్పుల నరసింహులు, జిల్లా ఒబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు వీర చక్రం, జనార్ధన్, కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ మద్యం సీసాలు దగ్ధం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మన్నంవారిపాలెం డొంక సమీపంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల అజయ్ బాబు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఖాళీ మద్యం సీసాలు, గ్లాసులు, కవర్లు తదితర వాటిని శుభ్రం చేసి దగ్నం చేశారు. ఖాళీ ప్రదేశాల్లో వీటిని వేయవద్దని సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు ఈ సందర్భంగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీ వాసవి మాతకు ప్రత్యేక పూజలు

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: శ్రీ వాసవిమాత ఆత్మార్పణ దినోత్స సందర్భంగా మండలంలోని రాజోలు గ్రామంలో విచ్చేసి యున్న శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారికి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు విశ్వంశెట్టి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టువస్త్రాలు, సారే సమర్పించి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడవర్తి ఆంజనేయులు, శ్రీనివాసరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.



## వైభోగంగా వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు ఇంకొల్లు రోడ్డు లోని అష్టలక్ష్మి దేవాలయంలో మంగళవారం ప్రథమ వార్షి కోత్సవం సందర్భంగా మైసూర్ దత్తపీఠం నుంచి చేసిన పరి వార్ సభ్యుల ఆధ్వర్యంలో దేవత మూర్తులకు వేద మంత్రా లతో. శాస్త్రతోంగ ప్రత్యేక అభిషేకాలు పూజలు హోమాలు నిర్వహించి అనంతరం వెంకటేశ్వర స్వామికి కళ్యాణ మ హోత్సవం నిర్వహించారు. కళ్యాణంలో పాల్గొన్న దంపదు లతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాని తిలకించేదు చుట్టు పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాని ఏర్పాటు చేశారు.



## నివాళులర్పించిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు. మాజీ టౌన్ అధ్యక్షుడు. అగ్ని గుండాల వెంకట కృష్ణారావు భార్య లక్ష్మి మొదటి వర్ధంతి కార్యక్రమంలో పర్చూరు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని వెంకట కృష్ణారావు లక్ష్మి చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించి. కుటుంబ సభ్యు లను పరామర్శించారు.వెంకటకృష్ణారావు మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పాఠశాలకు కూలింగ్‌వాటర్‌ఫ్రిజ్ అందజేత

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన పాఠశాల పూర్వవిద్యార్థి వరదరాజు శైలజ(బెంగుళూరు) సుమారు 11వేల రూపాయలు విలువగల వోల్టాస్ కంపెనీ వాటర్ ఫ్రిజ్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించి వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చల్లని తాగునీరు అందించడానికి కూలింగ్ వాటర్ ఫ్రిజ్ అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండూరు కొండయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎస్.యం.షరీఫ్, గ్రామస్తులు యం.మోహనశేఖర్ రాజు, వి.నారాయణ, యం.కృష్ణంరాజు, వరదరాజు నారాయణ, ఆర్.రాజేంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ మద్యపానాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు: సిఐ



దోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా, దోర్నాలలో మద్యపానాన్ని బహిరంగ ప్రదేశాలలోఅరికట్టేందుకు పోలీసులు మంగళవారం చర్యలు చేపట్టారు. మద్యం సేవించే ప్రాంతాలను గుర్తించిన ఎర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో దోర్నాలలో బహిరంగ ప్రదేశాలలోమద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, పేపర్ ప్లేట్లు, చెత్త చెదారాలు పేరుకొని పోతున్నాయి. స్థానిక ప్రజల సహకారంతో శుభ్రత కార్యక్రమం నిర్వహించి ఉన్న చెత్తను పూర్తిగా తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్, దోర్నాల ఎస్సై వి.వెంకట రమణయ్య, ఏ.ఎస్.ఐ పోలు రాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 23న ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఐటి,విద్యాశాఖ మంత్రి,యువనేత నారాలోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 23వతేది శుక్రవారం కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్,జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు రక్తదాన శిబిరం(బ్లడ్ డొనేషన్ డ్రైవ్)నిర్వహిస్తున్నట్లు మండలకేంద్రమైన సిఎస్‌పురం పంచాయితీ వార్డుమెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో రక్తదానం చేయదలచిన వారు ముందుగా తమపేర్లను నమోదు చేసుకోవాలని అదేవిధంగా రక్తదానం చేయడం వలన పదిమందికి ప్రాణదాతలం అవుతామని మండలంలో రక్తదానం చేసేందుకు ఆసక్తి ఉన్నవారు శుక్రవారం ఉదయం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ కు రావాలని వివరాలకు 7382601555, 9000781790 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని మన్నేపల్లి కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు.





# జొన్నతాళి రోడ్డును నెలరోజుల్లో పూర్తి చేయాలి

**రూ.20 లక్షలతో బొడ్రాయి మార్టూరు రోడ్డు మంజూరు**

మార్టూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి జొన్నతాళి గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను నెల రోజులలోపు పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జొన్నతాళిలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి నూతనంగా మంజూరైన రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ప్రజలకు దీర్ఘకాలంగా ఉపయోగపడేలా పనులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రూ.20 లక్షల వ్యయంతో బొడ్రాయి నుంచి మార్టూరు వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే గ్రామస్తుల రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జొన్నతాళి గ్రామానికి చెందిన కొండ్రగుంట వెంకట్రావును ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించారు. అలాగే ద్రోణాదులకు చెందిన విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు అశోక్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ దామచర్ల జనార్ధన్

- ద్రావిడ దేశం కృష్ణారావు
- ఘనంగా డిజె జన్మదిన వేడుకలు, సేవా కార్యక్రమాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్‌రావు పుట్టినరోజు వేడుకలు ఒంగోలులో జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు ద్రావిడ దేశం కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారావు కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కృష్ణారావు ప్రసంగిస్తూ ఒక పెద్ద పల్లెటూరుగా ఉండే ఒంగోలు ఈరోజు కొన్ని కిలోమీటర్లు మేరకు బాగా విస్తరించి ఒక పెద్ద పట్టణంగా రూపు చెంది ప్రస్తుతం కార్పొరేషన్ గా గుర్తించబడిందంటే అది అభివృద్ధికి మారుపేరైన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అని కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు వస్త్రాలు, స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి మాజీ కార్యదర్శి పెసన శేషమ్మ, 5వవార్డు పార్టీ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోడ రామచంద్ర, ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు బంక చిరంజీవి, సిరుమామిళ్ల గోపికృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ లేని సమాజమే లక్ష్యం: ఎస్ఐ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మార్కాపూర్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రగ్స్ వద్దు కార్యక్రమంలో భాగంగా ఎస్సై వెంకట రమణయ్య ఆధ్వర్యంలో ఎస్సై పోలురాజు వారి సిబ్బందితో తిమ్మాపురం గ్రామంలో మంగళవారం డ్రగ్స్‌పై ఎస్సై వెంకటరమణయ్య మాట్లాడుతూ సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ లేని రాష్ట్రముగా మార్చాలని విద్యార్థులే దీనిని బాధ్యతగా తీసుకొని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కోసం చేపట్టిన కార్యక్రమం యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరు కలిసి నడుము బిగిస్తామంటూ ప్రజలు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యువత ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. సమాజంలో మద్యం మత్తుకు అల వాటు పడుతున్న యువత సంఖ్య పెరిగి పోతుంద న్నారు. సమాజంలో ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు చేసినట్లు ఎవరు గుర్తించి నా తక్షణమే పోలీస్ శాఖకు సమాచారము అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైటర్ దాసరి మోహన్, కానిస్టేబుల్ ఆవులయ్య, నాగ శ్రీను, బ్రహ్మం, గ్రామ ప్రజలు, యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లూరుపాడులో 'పొలం పిలుస్తుంది'



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎడ్లూరుపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాధ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పొగాకు పంటలు దోమలు నివారణకు పసుపు అట్టలు, బ్యాగులు, అట్టలు పెట్టకోవాలని పొగాకు లద్దె పురుగు నివారణ లింగ కర్షక బుట్టలు 10 ఎకరానికి పెట్టుకుని నివారణ చేసుకోవాలని పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు శ్రీనివాసులు వెటర్నరీ సహాయకులు గోపి రైతుసోదరులు పాల్గొనడం జరిగిందన్నారు.

## శ్రీఅష్టలక్ష్మి దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి పర్చూరులోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం ఆలయ ప్రాంగణానికి తీసుకువెళ్లారు. శ్రీఅష్టలక్ష్మి దేవిని ఎమ్మెల్యే ఏలూరి భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆధ్యాత్మికత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో దేవాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ పర్చూరు పట్టణ మాజీ అధ్యక్షుడు అగ్ని గుండాల కృష్ణ, లక్ష్మీల ప్రథమవర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గిరిజన శివభక్తులకు శివ మాలధారణ



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: చెంచు గిరిజనులను శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి చేరువ చేయాలని సంకల్పంతో శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ శివ స్వామి ఆదేశాల మేరకు శ్రీశైల శ్రీగిరి పరిరక్షణ సమితి అధ్యక్షులు, బిజెపి పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ తంగిరాల అశోక్ రెడ్డి శ్రీ ఆది జాంబవసేవ సమితి వారి సహకారంతో దోర్నాల మండలంలోని చెంచు గూడెంలలోని శివమాల వేసుకోవాలని సంకల్పించారు. ఆర్థిక ఇబ్బందులతో వేసుకో లేని పరిస్థితిలో ఉన్న గిరిజనులకు శివమాల ధారణ వస్త్రాలు మాలలను ఉచితంగా అందజేసి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈవో చొరవతో మాలధారణ చేసినటువంటి గిరిజనుల అందరికీ శ్రీశైలంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి స్పర్శ దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ తంగిరాల అశోక్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


## పోస్టాఫీస్‌లో చోరీకి యత్నం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు పోస్ట్‌ఆఫీస్‌లో సోమవారం అర్ధరాత్రి తరువాత పోస్ట్ ఆఫీస్‌లో చోరీ చేసేందుకు దుండగులు విఫల యత్నం చేశారు. మంగళవారం ఉదయం పోస్ట్‌ఆఫీస్‌కి వెళ్ళిన పోస్ట్‌మాస్టర్ రాంబాబు ఆఫీసు తాళాలు పగలగొట్టి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న స్థానిక సిఐ వెంకట్రావు ఎస్సై పట్టాభి రామయ్య ఒంగోలు నుంచి క్లూస్‌టీమ్‌ను పిలిపించి క్షుణంగా పరిశీలించారు. నగదు లాకర్ తెరిచేందుకు దుండగులు ప్రయత్నం చేసినట్టు అది ఓపెన్ కాకపోవడంతో వెను తిరిగినట్లు ఎటువంటి నగదు చోరీకి కాలేదని పోలీసులు గుర్తించారు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి హుండీ లెక్కింపు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన పాతసింగరాయకొండ శ్రీవరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం హుండీని మంగళవారం లెక్కించారు. గత సంవత్సరం జూన్ 14వ తేదీ నుండి 2026 జనవరి 20వ తేదీ వరకు రూ.5,57,374లు భక్తుల కానుకల ద్వారా ఆదాయం వచ్చినట్లు కందుకూరు డివిజన్ పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణఅధికారి ఈ.కృష్ణవేణి, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శేషా లక్ష్మీనరసింహాచార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ బాపట్ల బ్రహ్మయ్య, రామిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com




# జనార్ధన్‌కు జనం జేజేలు

**అట్టహాసంగా దామచర్ల జన్మదిన వేడుకలు - తూర్పునాయుడుపాలెంలో కుటుంబ సమేతంగా పూజలు - తల్లిదండ్రుల ఆశీర్వాదాలతో జన్మదిన శుభారంభం**

**వళ్లూరమ్మ దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు - జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు - పుష్పగుచ్ఛాలు, పూలమాలలతో శుభాకాంక్షలు**







ఒంగోలు గడ్డ పైన ఎమ్మెల్యే జనార్ధన్ సత్తా మరోసారి స్పష్టమైంది. జనం ఎవరితో ఉన్నారో! దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు రాజకీయ వేదికను హీటెక్కించాయి. ఒంగోలు నియోజకవర్గంలో దామచర్ల జనార్ధన్‌కు ఉన్న ప్రజా ఆదరణకు మరోసారి అద్దం పట్టిన రోజు ఆయన జన్మదిన వేడుకలు. సొంత ఊరు నుంచి పార్టీ కార్యాలయం వరకూ ప్రతి అడుగూ జనసంద్రంతో నిండిపోగా, ఈ వేడుకలు కేవలం పుట్టిన రోజు సంబరంగా కాకుండా.. ఒంగోలు రాజకీయాల్లో జనార్ధన్ స్థిరమైన స్థానం, ప్రజలతో ఉన్న బలమైన అనుబంధానికి శక్తివంతమైన సంకేతంగా మారాయి. ఒంగోలు రాజకీయాల్లో బలం మాటల్లో కాదుడ జనం మధ్య కనిపిస్తుంది! దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు అదే నిజాన్ని మరోసారి గట్టిగా చాటిచెప్పాయి. సొంత ఊరి గడప దాటి పార్టీ కార్యాలయం వరకూ ఎక్కడ చూసినా జనం వెల్లువడ పూల మాలలతో అభిమానం చూపిన క్షణాలు ఈ సంబరాలు పుట్టినరోజు వేడుకలు మాత్రమే కాదు.. ఒంగోలు గడ్డపై జనార్ధన్ రాజకీయ ఆధిపత్యానికి నేరుగా ప్రజలు ఇచ్చిన తీర్పు..

**సూర్యప్రతినిధి, ఒంగోలు**


ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుట్టిన రోజు వేడుకలు అట్టహాసంగా, అపూర్వ జనసంద్రంతో నిర్వహించబడ్డాయి. జన్మదిన శుభారంభం సొంత ఊరు తూర్పునాయుడు పాలెంలో జరిగింది. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనార్ధన్, అనంతరం తల్లిదండ్రుల ఆశీర్వాదాలు తీసుకొని రోజు మొత్తానికి శుభారంభం చేశారు.

అక్కడి నుంచి వళ్లూరమ్మ దేవాలయానికి చేరుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. దేవాలయం వద్ద అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై జనార్ధన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలు రాజకీయ వాతావరణాన్ని హీట్ పెంచాయి. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు పూల మాలలతో జనార్ధన్‌ను ఘనంగా సత్కరించారు. "జనంలోనే జనార్ధన్‌డ జనార్ధన్ వెంటే జనం" అన్న నినాదాలతో కార్యాలయం మార్మోగింది. ప్రజలతో నేరుగా మమేకమవుతూ, అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తామని స్పష్టమైన సంకేతాలు ఇచ్చిన ఈ వేడుకలు.. ఒంగోలు రాజకీయాల్లో దామచర్ల జనార్ధన్ స్థానం ఎంత బలంగా ఉందో మరోసారి చాటిచెప్పాయి. జన్మదిన వేడుకలు కేవలం సంబరంగా కాకుండా, ప్రజా బలాన్ని ప్రతిబింబించే శక్తివంతమైన ప్రదర్శనగా నిలిచాయి.

ప్రజాసేవే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుట్టిన రోజు వేడుకలు ఒంగోలు నగరంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు ఆయన నివాసం వద్దకు చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. నగర కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు స్వీకరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, అనంతరం కార్యకర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చానని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

### అభివృద్ధి - సంక్షేమం సమన్వయమే దామచర్ల పాలన

ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, పేదలకు వస్త్రాల పంపిణీ, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. గత కాలంలో ఒంగోలు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్న నాయకులు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, విద్యుత్ మౌలిక సదుపాయాలు, విద్యా, ఆరోగ్య రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేసిన నాయకత్వమే దామచర్ల ప్రత్యేకతగా అభినందించారు.





### ప్రజలతో అనుబంధమే అసలైన బలం

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కష్టసమయాల్లో ప్రజలకు అండగా నిలవడం, సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ఆయన రాజకీయ శైలి. పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆయన ప్రజలతో కలిసి మెలిసి గడపడం, కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం అందరినీ ఆకట్టుకుంది. రాబోయే రోజుల్లో ఒంగోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమాల్లో రాష్ట్రంలోనే ముందంజలో నిలపాలన్న సంకల్పంతో ఆయన మరింత ఉత్సాహంగా పనిచేస్తారని నేతలు, ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారు.

### భవిష్యత్ ఒంగోలుకు స్పష్టమైన దిశ

పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంగోలు భవిష్యత్ అభివృద్ధిపై తన దృష్టిని స్పష్టం చేశారు. మౌలిక వసతుల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల ఆర్థిక స్వావలంబన, పేదల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలయ్యేలా కఠినంగా పర్యవేక్షిస్తామని చెప్పారు. ఒంగోలును విద్య, వైద్యం, వాణిజ్య రంగాల్లో మరింత అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతానని స్పష్టం చేయడంతో, వేడుకలు రాజకీయంగా కూడా కీలక సందేశాన్ని ఇచ్చినట్టయ్యాయి.


### నాయకులు, ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు

ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, స్థానిక సంస్థల ప్రతినిధులు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు అభివృద్ధికి ఆయన చూపుతున్న నిబద్ధతకు ప్రశంసలు కురిపించారు. కార్యకర్తలతో మమేకమై వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే, త్వరితగతిన పరిష్కారాలు చూపుతామని హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్యే సందేశం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ.. "ప్రజల ప్రేమే నా బలం. ఒంగోలు అభివృద్ధి కోసం మరింత శ్రమిస్తాను. ప్రతి కుటుంబానికి భరోసా, ప్రతి యువకుడికి అవకాశాలు కల్పించడమే నా లక్ష్యం" అని అన్నారు. పుట్టిన రోజు వేడుకలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాలను గెలుచుకున్నాయి. ఒంగోలు నగరం అంతటా సంబర వాతావరణం నెలకొనగా, ఎమ్మెల్యేకు ప్రజల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఈ పుట్టినరోజు వేడుకలు, ఒంగోలు నియోజకవర్గంలో దామచర్ల జనార్ధన్ నాయకత్వం కేవలం వర్తమానానికే కాదు, భవిష్యత్‌కూ దిశానిర్దేశం చేస్తుందనే సందేశాన్ని స్పష్టంగా ఇచ్చాయి. ప్రజల ఆశీర్వాదంతో, కార్యకర్తల బలంతో ఒంగోలును అభివృద్ధి పథంలో ముందుకు నడిపించే నాయకుడిగా ఆయన ప్రయాణం కొనసాగుతుందనే విశ్వాసం ఈ వేడుకల్లో ప్రతిఫలించింది. వేడుకల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఎంఎం కొండయ్య, వేగేశన నరేంద్రవర్మ, బిఎన్ విజయకుమార్, డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, గూడూరి ఎరిక్షన్‌బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఇంటూరి నాగేశ్వరరావు, పట్టణ ప్రముఖులు, అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.








సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల





## కలెక్టర్ రాజాబాబు అభినందనల వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరీ (ఎస్.ఐ.ఆర్)-2026లో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబుకు ప్రత్యేక అవార్డు దక్కింది. ఓటర్ల మ్యాపింగ్‌లో సాధించిన పురోగతికిగాను బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్స్ -2025కు ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం తెలిపింది. 2002 ఎస్.ఐ.ఆర్ డేటాతో 2026 ఎస్.ఐ.ఆర్ డేటాను సరిపోల్చటంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కలెక్టర్ అందుకోనున్నారు. ఈ సందర్భంగా డిఆర్వో ఓబులేసు, పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు కలెక్టర్ రాజాబాబుకు పుష్ప గుచ్చాలు అందజేసిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా హోటల్ అసోసియేషన్ సభ్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ వి.హర్షవర్దన్‌రాజును ప్రకాశం జిల్లా హోటల్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా హోటల్స్, లాడ్జి వాళ్ళు చేయుచున్న వ్యాపారాలు గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎస్పీను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు మర్రిపూడి శ్రీనివాసులు, సెక్రటరీ కోవూరి నాగేశ్వరరావు, ట్రెజరర్ బత్తిన మహేష్, స్టేట్ ఈసి సభ్యులు పి.వెంకటరావు, అజంతా హరి, జాయింట్ సెక్రటరీ ఎస్‌కె మీరావలి, శ్రీ తేజ డైరీ జి.గురువీర్, బిలాల్ లియా కత్, వర్మ చిన్న, తదితరులు కలిశారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై కఠిన చర్యలు: ఎస్ఐ

కొరిశపాడు మేజర్‌న్యూస్: మేదరమెట్ల మేజర్ పంచాయతీ మరియు పరిసర ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ హెచ్చరించారు ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మేదరమెట్ల పరిసర ప్రాంతాలలో మద్యం సేవిస్తున్న బహిరంగ ప్రదేశాలను పోలీసులు గుర్తించారు మద్యం సీసాలను ప్లాస్టిక్ బాటిల్స్‌ను పంచాయతీ సిబ్బంది సహకారంతో ఏరి వేయించి పరిసరాలను శుభ్రం చేశారు ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



# భక్తిశ్రద్ధలతో వాసవి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం





చీమకుర్తి, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్దా లక్ష్మి పద్మావతి, శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు, భక్తుల ఆద్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ కార్యక్రమం మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకట హరి కుమారా చార్యులు, ఆధ్వర్యంలో శ్రీ వాసవి అమ్మవారికి పంచామృత, సుగంధ ద్రవ్యాల తో అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు. చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలచే సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం, శ్రీ హనుమాన్ చాలిశా, సంకీర్తనలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా శిద్దా లక్ష్మి పద్మావతి వాసవి మహిళలతో కలసి క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారికి విశేష పూజలు నైవేద్యం సమర్పించి అమ్మ వారి ఆశీస్సులు అందుకున్నారు. చీమకుర్తికి చెందిన ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పేద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు, శిద్దా పాండురంగారావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు, శిద్దా పెద్దబాబు దంపతులు, శిద్దా సాయి బాబు,,శిద్దా వెంకట ప్రసాద్ దంపతులు,కూరపాటి సుబ్బారావు దంపతులు, ,పల్లపోతు పద్మ,ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు సువర్ణ, ఏ.అరుణ వాసవి యూత్ సభ్యులు పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు,శిద్దా వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు వాహన సౌకర్యం,అన్న సంతర్పణ అందచేశారు.

# రాష్ట్ర పండుగగా వాసవీకన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

**పూర్ణకుంభంతో ఎమ్మెల్యే సాంబన్నకు స్వాగతం పలికిన వేదపండితులు**

**పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి - ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం**







మార్టూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మార్టూరులోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి వచ్చిన ఆయనకు ఆర్యవైశ్య ప్రముఖులు ఘనస్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి త్యాగం, ధర్మనిష్ఠ, స్త్రీ గౌరవ పరిరక్షణ గుణాలు సమాజానికి శాశ్వత ఆదర్శమని పేర్కొన్నారు.వాసవి కన్యకాపరమేశ్వరి చరిత్ర భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఆర్యవైశ్య సమాజానికి ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు వాసవి దేవి తనతో పాటు 102మంది ఆర్యవైశ్య కన్యలతో అగ్నిప్రవేశం చేసిన సంఘటన ప్రపంచ చరిత్రలోనే అపూర్వమని తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు భరోసా ఇచ్చారు. సామాజిక సమరసత, ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. వాసవి దేవి సందేశాన్ని యువత ఆచరణలో పెట్టుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్టూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేరలి సచివాలయంను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: వెబ్ ల్యాండ్‌లో ఇతరులు కేటగిరి కింద ఉన్న భూమికి యజమానులను గుర్తించి వారి పేరుతో ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు.వెబ్ ల్యాండింగ్ లో ఇతరుల కేటగిరి కింద నమోదైన భూములను కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో జిల్లా కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 6,516 ఎకరాల భూమి ఉండగా, ఇతరుల కేటగిరిలో 2,764 ఎకరాల భూమి ఉండడంపై కలెక్టర్ ఆరా తీశారు. భూమి ఎవరిదో తెలియకుండా వెబ్ ల్యాండ్‌లో ఇతరులు అనే కేటగిరి కింద ఎలా నమోదు చేశారని ప్రశ్నించారు. వెబ్ ల్యాండ్‌లో జరిగిన నమోదు ప్రక్రియ సక్రమంగా లేకపోవడంతో, భూముల రీ సర్వేను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒక గ్రామంలోనే ఇతరులు కేటగిరీలో వేల ఎకరాలు ఉండడంపై రెవెన్యూకు సంబంధించిన భూముల దస్త్రాలను పరిశీలించారు. వెబ్ ల్యాండ్ తెరిచి చూశారు. అనంతరం క్షేత్రస్థాయిలోకి వెళ్లి భూములను పరిశీలించారు. 590సర్వేనెంబర్ కింద ఆవుల నాగేశ్వరరావుకు సంబంధించిన ఎనిమిది ఎకరాల భూమి ఉందని, తల్లిదండ్రుల పిత్రార్జితంగా వచ్చిన భూమిని పంచుకోకపోవడంతో అని ఈ సమస్య వచ్చిందని గుర్తించారు. సచివాలయాల సిబ్బంది తమకు ఇష్టం వచ్చినట్లు పనిచేస్తే అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. కర్లపాలెం మండలం పేరలి గ్రామ సచివాలయాన్ని



ఆయన ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఆ సచివాలయం సిబ్బంది హాజరుపట్టికను, సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. సిబ్బంది ఆన్ లైన్ హాజరు పరిశీలించగా కొందరు హాజరు వేయక పోవడంపై నిలదీశారు. అక్కడ రెండు నెలల నుంచి సెలవులో ఉండడంపై ఆరా తీశారు. తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. డిజిటల్ అసిస్టెంట్ కిరణ్, మహిళ పోలీసు ఆలస్యంగా రావడంపై మందలించారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సచివాలయాల సిబ్బంది సచివాలయంలోనే ఉండాలని ఆదేశించారు. ఆ సమయంలో విధులలో లేకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్ వెళ్తే రద్దు చేయాలని ఆదేషించారు.ఆయన వెంట బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఈడిఎం కుమార్ రాజన్, ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, ఉప తహసిల్దార్ శ్రీదేవి, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు





పర్చూరు, మేజర్‌న్యూస్ : పర్చూరు ఇంకొల్లు రోడ్ లోని అష్టలక్ష్మి దేవాలయం ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టలక్ష్మి దేవాలయం కమిటీ సభ్యులు ఏలూరు ని సాదరంగా ఆహ్వానించారు. మైసూర్ దత్తపీఠం నుంచి విచేసిన పరివార్ సభ్యులు , ఆలయ అర్చకులు, ఏలూరిని పూల మాలు, దుశ్శాలువాలతోసత్కరించి ఆశీర్వదించారు. అనంతరం ఏలూరి ఆలయ విశిష్టతనను కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఆధ్యాత్మికత, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో దేవాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయం అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని ఆలయ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారుఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ శంషుద్దీన్, తెదేపా టౌన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్ రావు, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, కోడూరి శేష బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.



## సెయింట్ ఆన్స్‌లో జెఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ క్రికెట్

వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలో జెఎన్‌టీయూకే, కాకినాడ సెంట్రల్ జోన్ మెన్స్ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణ రావు తెలిపారు.తొలి మ్యాచ్‌లో కళ్ళం హరినాథ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, గుంటూరు జట్టుపై గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి జట్టు రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తదుపరి మ్యాచ్‌లో పి.వి.పి సిద్దార్ధ ఇంజినీరింగ్ కళాశాలయూనివర్సల్ ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య పోటీ కొనసాగుతోంది.



## ముత్యాలపేటలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలపేట 11వ వార్డులోని శ్రీ మహాలక్ష్మమ్మ ఆలయం సమీపంలో సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ముందుగా శ్రీ మహాలక్ష్మమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలు పరిష్కారమవుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఆర్ఎఫ్ రమేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, అవ్వరు శ్రీను, దుర్గారావు, పలమర్తి శ్రీను, పుష్పాలరావు, నందం శ్రీను, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజిఆర్ఎం కళాశాలలో హాస్యనటుడు శివారెడ్డి




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల వీజీఆర్ఎం కళాశాలలో విద్యార్థులతో సినీ హాస్యనటుడు శివారెడ్డి మాటామంతి నిర్వహించారు. సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ చదువు పూర్తి అయ్యేవరకు మొబైల్ ఫోన్కు దూరంగా ఉండాలని ఆయన కోరారు ఉన్నత శిఖరాలు చేరి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆశించారు మన సినీ హీరోలైన చిరంజీవి పవన్ కళ్యాణ్ అల్లు అర్జున్ బాలకృష్ణ లను అనుకరిస్తూ మిమిక్రీ చేసి విద్యార్థులను అలరించారు. విద్యార్థులు వారి మిమిక్రీకి ఆనంద భరితులై చప్పట్లతో అతన్ని ఆనందం చేశారు ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం అతనిని పూలమాలలు దృశ్యాలు వాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతిపై కేసు నమోదు



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని మనీ ఫ్యాషన్ వర్క్స్‌లో పనిచేస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన యువకుడు మజిల్ అలం లస్కర్ (44) అకస్మాత్తుగా మృతి చెందినట్లు సమాచారం అందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ ఘటనపై అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని, పరిసరాలను పరిశీలించడం జరిగినది. మృతుడు అతిగా మద్యం సేవించి మృతి చెందాడ, లేక ఏ ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. పోస్టుమార్టం కొరకు మృతదేహాన్ని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## వాసవి కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే




చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణం లోని సంతబజార్ లో కొలువు తీరియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గుంటూరు మాధవరావు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు..అనంతరం ఉలవపాడు మండలం మున్నేటికోట గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వేరు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్నఏడు శనివారాల వ్రతము మరియు కళ్యాణోత్సవం కు సంబంధించిన శీర్షికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఆర్ఎఫ్ రమేష్, పట్టణ మహిళా అధ్యక్షురాలు లలిత, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, గుమ్మ వెంకటేష్, పిక్కి నారాయణ, మస్తాన్ రావు,చంద్రతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చెరువు కట్టలో పోలీసుల స్వచ్ఛభారత్

కంభం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కంభంలోని చెరువు కట్టపై సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఎస్సై శివ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చెరువు కట్ట పరిసరాలను శుభ్రపరిచి చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జున మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్సై శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా రంగారెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ)గా న్యాయవాది ముత్తుముల రంగారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర లీగల్ అఫైర్స్, లెజిస్లేటివ్ ఎఫైర్స్ అండ్ జస్టిస్ ప్రభుత్వ కార్యదర్శి గొట్టపు ప్రతిభాదేవి సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా ఏజీపి రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ని మర్యాపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించి వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, పాలుగుళ్ల శేషశయనా రెడ్డి, అడ్వకేట్ నాయక్, టీడీపీ నాయకులు పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, భూమిరెడ్డి రామచంద్రారెడ్డి, మూల వెంకట రామిరెడ్డి, మారెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓడరేవు సేవా పన్నుల సేకరణపై అభిప్రాయ సేకరణ

**సూర్యప్రతినిధి, బాపట్ల**



నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధితో పాటు ఓడరేవు సేవా పన్నుల సేకరణపై అభిప్రాయ సేకరణ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. నిజాంపట్నం ఓడరేవు అభివృద్ధి జిల్లా సలహా మండలి సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. నిజాంపట్నం ఓడరేవును అంతర్జాతీయ ప్రమాణాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని కలెక్టర్ చెప్పారు. సాగరమాల పథకం కింద ఏపీ మ్యారీ టైం బోర్డు సంయుక్తంగా నిజాంపట్నం ఓడరేవును అభివృద్ధి చేస్తుందన్నారు. మత్స్యకారుల వేట సామర్థ్యం పెంచడం, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి పెంచడమే లక్ష్యంతో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. జీవో ఎంఎస్ నెంబర్ 22 ఆధారంగా సేవా పన్ను వసూలు కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో మత్స్యశాఖ జెడి గాలి దేముడు, ఏపీ మారిటైం బోర్డు కన్వేజరేటర్ బివిఎన్ మూర్తి, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు కన్నా భూశంకర్, స్వర్ణాంధ్ర మెకనైజ్డ్ బోట్ల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు బి రామకృష్ణ, మొగదారమ్మ తల్లి బోట్ల యజమానుల సంఘం జిల్లా అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు, మత్స్యశాఖ ఏడి సైదా పాల్గొన్నారు.



## దామచర్లకు గొల్లపూడి జన్మదిన శుభాకాంక్షలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావుకి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజెసి గజమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలుగుయువత నాయకులు నారిపెద్ది కళ్యాణ్ చక్రవర్తి, బెల్లంకొండ వారి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు, తురక పాలెం తెలుగు యువత కుమ్మిత వెంకట రెడ్డి, గుర్రం బాలకృష్ణా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావుని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత పశువైద్యఆరోగ్య శిబిరాలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం పశు రైతుల కోసం నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను మంగళవారం మండలంలోని వి.బైలు, అయ్యలూరివారిపల్లె పంచాయతీల పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపేట పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో పశువులకు జీవాలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా పశురైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి పశుపోషకులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు అందులో భాగంగా ఉచిత పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్, పశువైద్య సిబ్బంది, పశుపోషకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికే ప్రకాశం ఆదర్శం

**ఎస్ఐఆర్-2026లో అద్భుత పనితీరుపై ప్రత్యేక అవార్డు**

**కలెక్టర్ రాజాబాబు పనితీరుకు దేశస్థాయి గుర్తింపు**

**ఓటర్ల మ్యాపింగ్‌లో ప్రకాశం జిల్లాకు జాతీయ గుర్తింపు**

**బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ 2025కు ప్రకాశం జిల్లా ఎంపిక**

**జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున విజయవాడలో పురస్కారం ప్రదానం**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఓటర్ల జాబితా ఖచ్చితత్వం, పారదర్శకత పెంచడమే లక్ష్యంగా చేపట్టిన ఎస్.ఐ.ఆర్2026 ప్రక్రియలో ప్రకాశం జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచింది. ఈ విజయంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు కీలక పాత్ర పోషించారు. 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2026 ఎస్.ఐ.ఆర్ డేటాతో సమగ్రంగా పోల్చి పరిశీలించే వినూత్న విధానాన్ని జిల్లాలో అమలు చేయించారు. దీని ద్వారా డూప్లికేట్ ఓట్లు, చిరునామా మార్పులు, మరణించిన ఓటర్ల వివరాలను ఖచ్చితంగా గుర్తించారు. ఓటర్ల మ్యాపింగ్‌లో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ, ఫీల్డ్ స్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం పెంచి, డేటా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ల వివరాలు ఖచ్చితంగా మ్యాప్ అయ్యేలా మైక్రో ప్లానింగ్ చేపట్టడం ఈ ప్రక్రియలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కలెక్టర్ ఆదేశాలతో బూత్ లెవల్ ఆఫీసర్లు, ఎన్నికల సిబ్బందికి విస్తృత అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. దీని వల్ల ఫీల్డ్‌లో తప్పిదాలకు



అవకాశం తగ్గింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఓటరును చేరుకునేలా ఇంటింటి తనిఖీలను సమర్థవంతంగా అమలు చేశారు. ముఖ్యంగా వలస కార్మికులు, యువ ఓటర్ల నమోదు విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఓటర్ల జాబితా శుద్ధీకరణలో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మరో కీలక అంశం. ఈ సమగ్ర ప్రయత్నాల ఫలితంగా ప్రకాశం జిల్లా ఓటర్ల జాబితా మ్యాపింగ్‌లో గణనీయమైన పురోగతి సాధించింది. ఈ పనితీరును రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ప్రత్యేకంగా ప్రశంసించింది.

ఇదే క్రమంలో ప్రకాశం జిల్లాను బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్స్2025కు ఎంపిక చేసినట్లు అధికారికంగా ప్రకటించింది.

ఈ అవార్డు కలెక్టర్ రాజాబాబు నాయకత్వంలో ఎన్నికల నిర్వహణ ఎంత సమర్థంగా సాగిందనే దానికి నిదర్శనంగా నిలుస్తోంది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును కలెక్టర్ స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఎన్నికల విభాగం ప్రతినిధులు హాజరుకానున్నారు. జిల్లాకు దక్కిన ఈ గౌరవం ఎన్నికల సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ పై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోంది. ఓటర్ల జాబితా శుద్ధతతోనే స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు సాధ్యమని నిరూపించిన ప్రకాశం జిల్లా మరోసారి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచింది. కలెక్టర్ రాజాబాబు సాధించిన ఈ విజయం ప్రకాశం జిల్లాకు గర్వకారణంగా మారి, భవిష్యత్ ఎన్నికల నిర్వహణకు దిశానిర్దేశకంగా నిలవనుంది.






# ఎమ్మెల్యే జనార్ధన్‌కు బర్త్‌డే శుభాకాంక్షలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ జన్మదిన వేడుకలు మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో జరిగాయి. తొలుత వల్లూరమ్మ దేవాలయంలో జనార్ధన్ కుటుంబ సభ్యులు వల్లూరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ ఆవరణలో జనార్ధన్ బర్త్ డే కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు తినిపించారు. తూర్పునాయుడుపాలెం జనార్ధన్ గృహంలో వేడుకలు నాయకులు, కార్యకర్తల మధ్య వైభవంగా జరిగాయి. తల్లిదండ్రులు వెంకటకృష్ణారావు, రత్తమ్మల దీవెనలను అందుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యుల మధ్య, నాయకులు, కార్యకర్తల ఆనంద సంతోషాల మధ్య బర్త్ డే కేక్ కట్ చేసి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి



సీతారామయ్య, ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్ బాబు, ఒంగోలు హడ్కో చైర్మన్ రియాజ్, ఒంగోలు కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, పలువురు కొండేపి నియోజకవర్గంలోని నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 33వ డివిజన్‌లో జనార్ధన్ జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు 33వ డివిజన్ అధ్యక్షులు నల్లూరి రవి తొమ్మిదవ క్లస్టర్ కన్వీనర్ టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు మాస్టారు ఆధ్వర్యంలో దామరచర్ల జనార్ధన్‌రావు జన్మదిన వేడుకలు మంగమూరు రోడ్డు గాంధీనగర్‌లో మంగళవారం రాత్రి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జనార్ధన్‌రావు హాజరై కేకు కట్ చేశారు. డివిజన్ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కాలనీవాసులు సుమారు 1500 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ జనసేన సీనియర్ నాయకులు కంది రవిశంకర్, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు రోడ్డు పొడవున భారీగా పాల్గొన్నారు.







# వ్యవసాయ సీజన్ నాటికి సబ్‌స్టేషన్ల నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి** 33/11 కేవీ సబ్ స్టేషన్‌కు మంత్రి గొట్టిపాటి శంకుస్థాపన చేశారు. కనిగిరిలో అభివృద్ధిలో భాగంగా రూ. 6 కోట్లతో నిర్మించిన పెద్దఇర్లపాడు నుంచి మాలకొండ రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. గతంలో జగన్ రెడ్డి హయాంలో కనీసం ఒక్క కిలోమీటరు రోడ్డు కూడా వేయలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. అదే విధంగా పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి రూ. 2 వేల కోట్ల నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, విద్యుత్ రంగ పటిష్టత, గ్రామీణ రహదారుల విస్తరణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

### నూతన డివిజనల్ ఆఫీసుల మంజూరు

మార్కాపురం జిల్లా కనిగిరిలో పర్యటన సందర్భంగా విద్యుత్ శాఖకు చెందిన శిథిలావస్థకు చేరిన డివిజన్ ఆఫీసును గొట్టిపాటి రవి కుమార్ మంత్రి పరిశీలించారు. కార్యాలయ భవనం దయనీయ స్థితిలో ఉన్న తీరును గమనించిన మంత్రి, అక్కడి పరిస్థితులపై ఉన్నతాధికారులతో వెంటనే మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఆధునిక మౌలిక సదుపాయాలు అవసరమని పేర్కొంటూ, కనిగిరిలో కొత్త విద్యుత్ శాఖ డివిజన్ ఆఫీసు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు 30 రోజుల్లో టెండర్ ప్రక్రియను పూర్తి చేసి, కొత్త భవన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. అనంతరం పామూరు మండలంలోని అయ్యవారిపల్లిలో ఎన్.టి.ఆర్. విగ్రహాన్ని, నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్‌ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా అవసరాలకు అనుగుణంగా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, కనిగిరి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు.










# దళితుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది

◆ **దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్**




చీరాల, మేజర్‌న్యూస్: పాలకులు మారినా రాష్ట్రంలో దళితుల పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని, దళితులపై వరుసగా దాడులు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం, ఎస్సీ కమిషన్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం చీరాల గడియార స్తంభం సమీపంలోని దళిత మహాసభ కార్యాలయంలో దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చప్పిడి వెంగళరావు అధ్యక్షతన నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జూలియన్ మాట్లాడుతూ, పల్నాడు జిల్లాలో మందా సాల్మన్ హత్య, కందుకూరు సమీపంలోని దప్పలంపాడు మాదిగవాడ బహిష్కరణ, చీమకుర్తి వద్ద బండ్లమూడి గ్రామంలో పోలీసుల సమక్షంలోనే మాదిగలపై జరిగిన దాడులు, శ్రీకాకుళం ఐఐఐటీలో చదువుతున్న గుంటూరు యేటాగ్రహారం యువకుడి అనుమానాస్పద మరణం, అగ్రకులాల వేధింపులతో ఆత్మహత్యలకు పాల్పడిన దళితుల ఘటనలు రాష్ట్రంలో దళితుల భద్రత ఎంత దయనీయ స్థితిలో ఉందో స్పష్టంగా చూపిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాదిగ సామాజిక వర్గంపై దాడులు జరుగుతున్నా మౌనం పాటించడం దళితులను ఆలోచింపజేయాల్సిన విషయం" అని ఆయన అన్నారు. దళితుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కూడా దాడులు, హత్యలు జరుగుతున్నా చోద్యం చూస్తూ ఉండడం దురదృష్టకరమన్నారు. ఇప్పటివరకు ఒక్క జిల్లాలో కూడా దళిత సమస్యలపై సమీక్ష జరపకపోవడం ఎస్సీ కమిషన్ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. సమావేశంలో మాల మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమూరి ప్రకాష్, దళిత సంఘాల ఐక్య వేదిక కార్యదర్శి లక్కెపోగు వెంకటరావు, మాల యువసేన రాష్ట్ర కార్యదర్శి మేడికొండ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి మాత దేవస్థానంలో మంగళవారం అమ్మవారికి ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాసవి క్లబ్ భట్టిప్రోలు మరియు వాసవి క్లబ్ కుబేర వనిత భట్టిప్రోలు ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవము సందర్భముగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి కి 102 మంది మహిళలచే సాముహిక కుంకుమార్చన జరిపించారు. ఈ కార్యక్రమానికి పూజా సామాగ్రి వాసవి క్లబ్ మరియు వాసవి కుబేర వనిత క్లబ్ భట్టిప్రోలు వారిచే సమకూర్చబడ్డాయి. వాసవి క్లబ్ అధ్యక్షులు ఐపిసి మరియు ఆఫీసర్లు జోన్ మరియు ఆర్సీలు ఇతర వాసవి క్లబ్ సభ్యులు అందరూ హాజరై కార్యక్రమమును విజయవంతం చేశారు. వాసవి క్లబ్ భట్టిప్రోలు ప్రెసిడెంట్ తూనుగుంట్ల నాగభూషణం, సెక్రటరీ చెన్న వెంకటేశ్వరరావు, ట్రెజరర్ మెంటా జగదీష్, వాసవి క్లబ్ కుబేర వనిత భట్టిప్రోలు ప్రెసిడెంట్ పెనుగొండ నాగరాజ కుమారి, సెక్రటరీ శిరం పద్మావతి, ట్రెజరర్ ఎస్. మాధురి దేవిలు, అద్దేపల్లి.. భట్టిప్రోలు ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా కార్యక్రమాలన్నింటిని పర్యవేక్షించారు.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు లాంటిదని చుండూరు సెక్టర్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. మంగళవారం ఎడ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో బాల్యవివాహాల నిర్మూలనపై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో శకుంతల మాట్లాడుతూ బాలవివాహాలు చట్టం నేరమన్నారు. బాలికలకు 18 సంవత్సరాలు బాలికలకు 21 సంవత్సరాలు లోపు వివాహాలు జరపటం చట్టరీత్యాచారం అన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చడం వలన రక్తహీనత వస్తుందన్నారు. రక్తహీనత వలన అవయవాలు ఎదుగుదల ఉండదు అన్నారు. బాల వివాహాలు జరిపిస్తే లేక పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపాయలు జరిమానా ఉంటుందన్నారు. ఆడపిల్లలు బలపడితేనే వారు మానసికంగా శారీరకంగా అభివృద్ధి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## శనగలో కుంకుమ తెగులు నివారణకు చర్యలు




ఇంకొల్లు, మేజర్‌న్యూస్: శనగ పంటలో కుంకుమ తెగులు నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని ఇంకొల్లు మండల వ్యవసాయాధికారిణి ఎన్. మేరమ్మ సూచించారు. ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరు మరియు గంగవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి సూచనలు, సలహాలు అం దజేశారు. కుంకుమ తెగులు నివారణకు ఒక లీటరు నీటికి రెండు ఎంఎల్ హెక్సా కొనాజోల్ మందును కలుపుకొని శనగపైరుపై పిచికారి చేసుకొని పైరుని కుంకుమ తెగులు నుండి కాపాడుకోవాలని తెలిపారు. వేసవికాలంలో మట్టి నమూనాల సేకరించి భూసార పరీక్షను చేయించుకోవాలని తెలిపారు. సెనగపైరు బెట్ట కు వచ్చినట్లయితే అర లీటరు నానో యూరియాను ఒక ఎకరం పైరు పై పిచికారి చేయాలని తెలిపారు. నానో యూరియా, నానో డిఏపి వాడుట ద్వారా సాగు ఖర్చు తగ్గించు కోవచ్చని సూచించారు. కార్యక్రమంలో దుద్దుకూరు గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేష్, గంగవరం గ్రామ వ్యవసాయ సహాయకులు కృపావరం, దుద్దుకూరు సచివాలయం అడ్మిన్ చంద్రకళ, రైతులు కరి నాగేంద్రం, బోడెంపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాలలో పొలం పిలుస్తుంది



నగరం, మేజర్ న్యూస్: తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తులు ఎక్కువగా నికర ఆదాయం పొందవచ్చు అని వ్యవసాయ సంచాకురాలు రేపల్లె ఏడి లక్ష్మి తెలిపారు. నగరం మండలంలోని ఈదుపల్లి మరియు మీసాలవారిపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వి .రమేష్ బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ రబ్బీ సీజన్లో మండలంలో రైతులు ఎక్కువగా అపరాలు సాగు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మినుము పంటను ఆమె పరిశీలిం చారు. మాగాణిలో పంట వేసిన 20 నుండి 25 రోజులకు ఊద, గరిక, చిప్పెర గడ్డి జాతి మొక్కల నిర్మూలనకు ఫైనాన్స్ ఫ్రాఫ్ ఈద్దైల్ 9 శాతం గ్రామకం250 యంయల్ ఎకరానికి లేదా క్విజీల్ పాస్ ఇత్తెల్ 5 శాతం ద్రావకం 400 యం యల్ చొప్పున ఎకరానికి ఏదో ఒక దానిని పిచ్చికారి చేసి నిర్మూలించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే. నాగ శ్రీనివాసరావు, గ్రామంలోని వ్యవసాయ సహాయకులు సిహెచ్. సరిత, రైతులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా మన డబ్బులు మన లెక్కలు



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం డ్వాక్రా మహిళల రుణాల విషయంలో పగడ్బందీగా వ్యవహరి స్తుందని లీగల్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు సూచించారు. ఇంకొల్లు మండల సమాఖ్య కార్యాలయంలో ఇంకొల్లు మరియు చిన్నగంజాం గ్రామ సంఘ సహాయకులకు మన డబ్బులు మన లెక్కలకు కు సంబంధించి శిక్షణకార్యక్రమం ఒక రోజు నిర్వహించారు. సమావేశానికి ఏ.పి.ఎం అనూరాధ అధ్యక్షత వహించారు. మన డబ్బులు మన లెక్కలకు సంబంధించి సీఆర్పీ వ్యవస్థ ద్వారా పది గ్రూపులకి ఒక సభ్యురాలని ఈనారి గాగుర్తించి ఆ పది గ్రూపులకు సంబంధించి వందమంది సభ్యులకు మొబైల్లో యాప్ డౌన్లోడ్ చేయించి వారి యొక్క పొదుపు మరియు అప్పు నిల్వలు వారు ఎలా తెలుసుకోవాలో శిక్షణ ఇచ్చారు. మొబైల్ బుక్ కీపింగ్ లో వారి యొక్క పొదుపు మరియు అప్పు నిల్వ కరెక్ట్‌గా ఎంటర్ చేయాలని సూచించారు. శ్రీనిధి మేనేజర్ జై కామేశ్వరి మాట్లాడుతూ ఇకనుంచి స్త్రీ నిధికి సంబంధించి లోన్ల మొత్తాన్ని శ్రీనిధి యాప్ ద్వారానే రికవరీ చేయాలని, నగదు లావాదేవీలు జరపకూడదని తెలిపారు. ఇంకొల్లు మండలంలో ఎన్.పి.ఏ ఎక్కువగా ఉందని, లోన్ చేయడానికి అవకాశం లేనందున రికవరీపై దృష్టి పెట్టి రికవరీ శాతాన్ని పెంచాలని ఆదేశించారు. చిన్నగంజాం సిసి శ్రీలక్ష్మి, ఇంకొల్లు మండల సీసీలు, అకౌంటెంట్, రెండు మం డలాల గ్రామ సంఘ సహాయకులు పాల్గొన్నారు.



## గవినివారిపాలెం, కీర్తివారిపాలెంలో పొలం పిలుస్తోంది

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం గవినివారిపాలెం మరియు కీర్తివారిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నిర్మలాదేవి మాట్లాడుతూ, రైతులు రబీ సీజన్ 202526లో సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా పంటల నమోదు వ్యవస్థలో నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంట నమోదు చేయడం ద్వారా రైతులకు పంటల బీమా, పంట నష్టపరిహారం, ప్రభుత్వ కొనుగోళ్లు మరియు ఇతర అనేక సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. అనంతరం రైతులతో కలిసి మొక్కజొన్న పంటను పరిశీలించారు. మొక్కజొన్న పంటలో మెగ్నీషియం లోపం కనిపిస్తున్నందున, మెగ్నీషియం సల్ఫేట్ లేదా ఫార్ములా4 ను పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కవితతో పాటు సహజ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



కారంచేడు, మేజర్‌న్యూస్: వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా కారంచేడు మండల వ్యాప్తంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణ గ్రామంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఆర్యవైశ్యులు అమ్మవారికి కుంకుమార్చనలు సహస్రనామ అర్చనలు కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. మండల వ్యాప్తంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించుకున్నామని భక్తులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడివో



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం స్వర్ణ గ్రామంలోని సచివాలయం 1,2 లో ఎంపీడీవో నేతాజీ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం నందు రికార్డులను పరిశీలించారు అటెండ్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. సిబ్బంది అటెండెన్స్ సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఉదయం 10:30కు సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ వెయ్యాలని, సకాలంలో విధులకు హాజరు కానివారికి వారికి మెమాలు జారీ చేస్తామని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు. రెగ్యులర్ డ్యూటీస్ ఉన్న సిబ్బంది డిపార్ట్మెంట్ డ్యూటీస్ కు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా రికార్డులో ఎంటర్ చేసి వెళ్లాలని సూచించారు. అనంతరం సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## పశువులకు ఉచిత వైద్య పరీక్షలు

పర్చూరు, మేజర్‌న్యూస్: జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథక సౌజన్యం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల19 నుండి 31 వరకు నిర్వహించు పశు ఉచిత వైద్య శిబిరాలను. మంగళవారం పర్చూరులో ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ కారుమంచి కృష్ణ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పర్చూరు పశు వైద్యాధికారిణి మాధవి పశువులను పరీక్షించి ఎదకు ,రాని. పశువులకు దూడలలోనట్టల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ శంషుద్దీన్, తెదేపా టౌన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్ రావు ,కొల్ల హనుమంతరావు ,పర్చూరు విఆర్ఒ యార్లగడ్డ శ్రీనివాస్ రావు, కటారి దుర్గా, పశుపోషకులు గ్రామస్తులు, పశు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధితో పాటు సంరక్షణ: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల




పర్యాటక ప్రాంతాలలో తాగునీరు, పారిశుద్ధ్యం, సంరక్షణ అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గ్రామీణ పర్యాటక ప్రాంతాల తాగునీటి సరఫరా పారిశుద్ధ్య సదుపాయాల కల్పన స్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బీచ్ ల వద్ద పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంరక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులు, రిసార్ట్స్ నిర్వాహకులపై ఉందని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్స్ మొత్తాన్ని తనిఖీలు, ఆడిట్ లు చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రిసార్ట్స్ అన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నడపాలని సూచించారు. ప్రతి రిసార్ట్స్ కు ఒక లైఫ్ గార్డు ఉండాలని, పర్యాటకలు ఉండే ప్రతి గది కి రెండు లైఫ్ జాకెట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎన్ని రిసార్ట్స్ ఏర్పాటయ్యాయి, ఎన్ని గదులు ఉన్నాయి, అగ్నిమాపక శాఖ నుంచి ఎన్ఓసి, విద్యుత్ శాఖ నుంచి ఎన్ ఓ సి ఉందా, సీసీ కెమెరాలు, వీధి విద్యుత్ దీపాలు ఉన్నాయా అనే ఏడు అంశాలపై సమగ్ర వివరాలు నివేదించాలన్నారు. జిల్లాకు పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి రిసార్ట్స్, లాడ్జి ల వద్ద ఫిర్యాదుల పెట్టె ఉంచాలన్నారు. నిబంధన ప్రకారం అన్ని సదుపాయాలు రిసార్ట్స్ లలో ఉండాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని రిసార్ట్స్ ల వద్ద పర్యాటకులకు అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలపై ర్యాంకింగ్ ఇస్తామని కలెక్టర్ ప్రకటించారు. బాపట్లను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడానికి ఎస్ ఐ పి బి లో మాస్టర్ ప్లాన్ రూపొందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి నివేదిక అందజేశామన్నారు. బాపట్ల జిల్లా పర్యాటక రంగంగా అభివృద్ధి జరుగుతుందని, 2026 సంవత్సరంలోనే చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంతరించుకోనుందని వివరించారు. జిల్లాకు మంచి పేరు తెచ్చే బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం, రిసార్ట్స్ యజమానులు, సిబ్బందిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులు పాల్గొన్నారు.



## పశువులకు ఉచిత వైద్య పరీక్షలు

పర్చూరు, మేజర్‌న్యూస్: జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథక సౌజన్యం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలం లోని చెరుకూరు గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య. శిబిరాన్ని గ్రామ సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు పాలేరు కోటేశ్వరరావు ప్రారంభించారు ఈ శిబిరంలో అన్నం బొట్ల వారి పాలెం పశువైద్యాధికారిణి అరుణ పశువులను పరీక్షించి వ్యాధి నివారణకు అవసరమైన మందులు పంపిణి చేశారు గేదెలకు, దూడలకు, మేకలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు అందజేశారు ఈ శిబిరంలో గ్రామ మాజీ సర్పంచ్ దాసరి రామకృష్ణ గ్రామ పశు గణాంక సహాయకులు, గ్రామ పశుపోషకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## జనసేన నాయకుల చొరవ అభినందనీయం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం పందిళ్లపల్లి గ్రామంలోని సాయి కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణకు అవసరమైన దిమ్మ లేకపోవడంతో, పాఠశాల ఉపాధ్యాయులు జనసేన పార్టీ నాయకులు సాయి వినయ్ గౌడ్, పసుపులేటి సాయిని సంప్రదించారు. వారి విజ్ఞప్తికి స్పందించిన జనసేన పార్టీ నాయకులు, రాబోయే జనవరి 26 గణతంత్ర దినోత్సవం లోపు జాతీయ జెండా దిమ్మ ఏర్పాటు చేసేందుకు అవసరమైన మొత్తం ఆర్థిక సాయాన్ని పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపొందించేందుకు జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చెరుకూరు చిన్ని, గంట తేజ, పసుపులేటి భార్గవ్, పసుపులేటి నంద, చెరుకూరి గణేష్, నున్న భాను ప్రకాష్, పాలపర్తి శీను, త్రినాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు జనసేన నాయకుల సేవాభావాన్ని అభినందించారు.



## వైసిపి కార్యాలయంలో మైనార్టీ సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా మైనారిటీ కార్యవర్గ సమావేశశీ మంగళవారం పట్టణంలోని రథం బజార్లో వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మైనార్టీ సోదరులందరూ పాల్గొని వారి సమస్యలపై చర్చించారు. ఈ సమావేశానికి వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ హాఫీజ్ ఖాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున, బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి కోన రఘుపతి, వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు హాజరయ్యారు.

## శక్తి యాప్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో మంగళవారం చీరాల మండలం జాండ్రపేటలోని బీవీ & బీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ-విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చీరాల వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఎస్. సుబ్బారావు, చీరాల సబ్‌డివిజన్ శక్తి బృందం ఎస్ఐ ఏ. హరి బాబు, మహిళా సబ్‌ఇన్‌స్పెక్టర్ రాజ్యలక్ష్మి, పోలీస్ కానిస్టేబుల్ కె. సుబ్బారావు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బారావు, మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి మరియు శక్తి బృందం సభ్యులు మాట్లాడుతూ మహిళలు మరియు బాలికలు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందేందుకు లిశక్తి యాప్‌లి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వచ్చే నకిలీ వార్తలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఎదురైతే వెంటనే 100 లేదా 112హెల్ప్‌లైన్ నంబర్లకు కాల్ చేయాలని, సమాచారం అందిన వెంటనే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ సుబ్బారావు, మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రామారావు, శక్తి బృందం ఎస్ఐ ఏ. హరి బాబు, పోలీస్ కానిస్టేబుల్ కె. సుబ్బారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ రెడ్డిపాలెం టోల్ గేటు వద్ద ప్రజలకు ప్రముఖ సూచనలు చేశారు. యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటివలన శారీరక మానసిక ఆరోగ్యంలో తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. అలానే సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు, పేకాటలు ఇతర జూదాలకు సంబంధించిన క్రీడలు ఆడరాదని తెలియపరచనారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండి, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని సూచించారు. దొంగతనాలు, చోరీలు జరగకుండా ప్రతి ఇంటి ముందు, వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లల చేత వాహనాలు నడపనివ్వకూడదని స్పష్టం చేశారు. వాహనాన్ని నడిపే ప్రతి వ్యక్తి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ భద్రతను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు. తన ప్రసంగంలో ప్రజలు చట్టాలను పాటించి, సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ కోరారు. కార్యక్రమం లో ఏ ఎస్ ఐ రామయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరమండ కాలువలో పడి వృద్ధురాలి మృతి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు పెద్ద హరిజనవాడ గ్రామానికి చెందిన మండే భూలక్ష్మి భర్త నాగేశ్వరరావు, వయస్సు 70 సంవత్సరములు అను ఆమె చందోలు గ్రామంలో గల వైన్ షాప్ వద్దనున్న ఆరమండ కాలువలు పడి మృతి చెందినట్లు, సదరు విషయముపై చందోలు ఎస్సై మర్రి వెంకట శివ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.



## పొలం పిలుస్తుంది

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రసం పీల్చుపురుగు ఆశించి వేరుశనగ మొక్కలు గిరసబారి పోతున్నాయని వాటి నివారణకు తక్షణమే తయేవితాక్సీమ్ లేదా ఇమిడాక్లోప్రైడ్ 250 మిల్లి లీటర్ల ముందును 200 లీటర్ల నీటిలో పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు రైతులకు సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని దిండి అదవల గ్రామంలో వేరుశనగ పొలాలను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం వేరుశనగ పైరు 40 నుంచి 45 రోజుల దశలో ఉందన్నారు. ఆరుతడిగా నీటిని పెట్టాలని తెగళ్ళ నివారణకు ఎకరానికి ప్రోషికంజల్ 250 యంయల్ పిచ్చికారి చేయాలన్నారు. రబ్బీలో వేసిన మినుము, పెసర, మరియు వేరుశనగ పంటలను తప్పనిసరిగా రైతులందరూ ఈ పంట నమోదుసేచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఏఈలు, రైతులు పాల్గొన్నారు.

## 25న మూడు జిల్లాల స్థాయి హేతువాద మనవవాద ప్రతిభ పోటీలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25వ తేదీన బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాల స్థాయి హేతువాద, మానవవాద ప్రతిభ పోటీలు నిర్వహిస్తున్నట్లు సెంటర్ అధ్యక్ష, కోశాధికారులు మేడూరి సత్యనారాయణ, నల్లమోతు రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన పోటీలు మధ్యాహ్నం 1 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. 6,7 తరగతుల స్థాయిలో విద్యార్థులకు మూఢనమ్మకాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర, 8,9,10 తరగతుల స్థాయిలో విద్యార్థులకు శాస్త్రీయ ధృక్పథం-సామాజిక అభివృద్ధి అంశాలపై పోటీలు జరుగుతాయన్నారు. ఉపన్యాస పోటీలు మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయన్నారు. 6,7 తరగతుల వారికి సైన్స్‌వల్ల ఉపయోగాలు, 8,9,10 తరగతుల వారికి శాస్త్రీయ ధృక్పథం-మానవ అభివృద్ధి అనే అంశాలపై పోటీలు జరుగుతాయన్నారు. వ్యాసరచనకు ఒక గంట, ఉపన్యాసానికి 5 నిమిషాలు సమయం ఉంటుందన్నారు. ఆసక్తికల వారు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుండి ధృవీకరణ పత్రంతో పోటీలకు హాజరు కావాలన్నారు. విజేతలకు ఫిబ్రవరి 8వ తేదీన సెంటర్ ఆవరణలో జరిగే వార్షికోత్సవ సభలో బహుమతులు అందిస్తామన్నారు. పూర్తి వివరాలకు మేడూరి సత్యనారాయణ 9849935117, నల్లమోతు రాధాకృష్ణ 9866945160 నంబర్లకు సంప్రదించాలన్నారు.

## నేడు శ్రీ శంకర విద్యాలయానికి శ్రీశ్రీశ్రీ మధ్వినోదండ



బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యాశంకర భారతి స్వామినేడు పట్టణంలోని శంకర్ విద్యాలయం కు శ్రీ మధ్వినోదండవిద్యాశంకర భారతి స్వామి వస్తున్న సందర్భంగా శంకర్ విద్యాలయ ప్రాంగణంలో స్వామివారి దివ్య ఆశీర్వచన కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం భక్తులకు ప్రసాద వినియోగం ఏర్పాటు చేయబడింది. అందువల్ల భక్తులు, శ్రేయోభిలాషులు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై, స్వామివారి దివ్య ఆశీస్సులు స్వీకరించి, ప్రసాదం పొందవలసిందిగా శంకర్ విద్యాలయం వారు కోరుచున్నారు.

# వార్డుల్లో పర్యటించిన మునిసిపల్ కమిషనర్



బాపట్ల, మేజర్‌న్యూస్: మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి17వ సచివాలయం పరిధిలోని 30, 32 వార్డులలోని దుగ్గుమల్లివారి పాలెం,హయ్యర్ నగర్, కుమ్మరిపాలెం ప్రాంతాలను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ నేరుగా వార్డు ప్రజలతో మాట్లాడి రోజువారి పారిశుధ్యం,త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపాల నిర్వహణ సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని వివరాలు తెలుసుకున్నారు.మునిసిపల్ సిబ్బంది పనితీరుపై ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించారు. ప్రధానంగా డ్రైనేజీ లేకపోవడం కారణంగా రోడ్లపైకి నీరు వచ్చి ఇబ్బందిగా ఉంటుందని ప్రజలు కమీషనర్ గారి దృష్టికి తీసుకువచ్చారు వెంటనే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారితో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా అంచనాలు తయారు చేసి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలైనందున వర్షాకాలంలో ఇళ్లలో మధ్యలో నీరు నిల్వవుతున్న సమస్యను ఆ ప్రాంత ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్, పారిశుధ్య శాఖ అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో వారి వెంట ఇంచార్జ్ మేనేజర్ రెవిన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లికార్జున రావు ,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రెయ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు షేక్ ఇమామ్ ,గండికోట శివరామకృష్ణ ,సిటీ మిషన్ మేనేజర్ (మెప్మా )నర్రా సుబ్రహ్మణ్యం గారు పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంధి పాల్గొన్నారు.



## వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా ఉన్నతాధికారులు

**సూర్యప్రతినిధి, బాపట్ల**

మంగళగిరి సీసీఎల్ఏ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మంగళవారం ఉదయం రెవెన్యూ క్లినిక్ మరియు పిజిఆర్ఎస్, మ్యుటేషన్, రీసర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ వంటి పక్రియ తదితర అంశాలపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, (రెవిన్యూ) సాయి ప్రసాద్ మరియు సి.సి.ఎల్ ఏ ప్రత్యక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, జిల్లా సర్వే & భూ రికార్డ్స్ ఏ.డి అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునర్దరణ చేయాలి

నగరం, మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని కోరుతూ సిపిఎం ప్రచారంలో భాగంగా నగరం మండలం చిలకవారిపాలెంలో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. మరియు కరపత్రాలు పంపిణీ చేశామని సిపిఎం నగరం మండల కార్యదర్శి కొప్పల గోపి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం మార్పులో తెచ్చిన 20 25 కొత్త జి రామ్ జి గ్రామీణ ఉపాధి చట్టం పేదల పని హక్కులు హరించి కార్పొరేటర్లకు దోహదపడే విధంగా ఉందని ఆయన విమర్శించారు. 2005 మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం వల్ల గ్రామీణ కూలీలకు పని భరోసా మహిళలకు సమాన వేతనం, వలసల తగ్గింపు, సాధ్యమైంది అన్నారు. కొత్త చట్టంలో కేంద్రం వాటర్ తగ్గించి కేంద్రం 60 శాతం రాష్ట్రం 40శాతం వాటా వల్ల రాష్ట్రాలపై భారం మోపడం ద్వారా పథకాన్ని నిర్వర్యం చేసే కుట్ర జాబ్ కార్డులు రద్దు, ఆధార్ కేవైసీ పేరుతో కోట్లాదిమంది కూలీలను పనుల నుంచి కుదించే ప్రక్రియ వల్ల అనేకమంది నష్టపోతాన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మరియు వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీను, ఏ షాబు, బంగారయ్య, నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల్లో భారత రాజ్యాంగ లక్ష్యాలపై రాజ్యాంగానికి ఎదురవుతున్న ప్రస్తుత ప్రమాదాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం అవసరం. మంగళవారం బాపట్ల ఎకో హౌస్ లో జరిగిన ఈ సమావేశానికి డాక్టర్ బి శరత్ బోస్ అధ్యక్షత. వహించగాకన్వీనర్ గా గురజాల శ్రీనివాసరావువ్యవహరించారు.ఊరూరా జన విజ్ఞానంభారత రాజ్యాంగ పీఠిక పరిరక్షణ కమిటీఆధ్వర్యంలో మానవత స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో ఎకోహౌస్ లోరానున్న 77వ భారత రిపబ్లిక్ దినోత్సవం సన్నాహక సమావేశం జరిగింది. రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ నేడు భారత దేశం చాలా సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది భారత రాజ్యాంగ లక్ష్యాలకు భారత పీఠిక లోని ప్రధాన అంశాలకు ప్రమాదం ఏర్పడింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ బి శరత్ బోస్, కోట వెంకటేశ్వర రెడ్డి, గురజాల శ్రీనివాసరావు, యోగా గురువు అల్లాడి రవికుమార్, సిహెచ్ కేశవులు, సింగారావు, సూరిబాబు, రవీంద్ర బాబు, .నాగేశ్వరరావు. లక్ష్మణరావు హరిబాబు, కోలా పద్మజ అనంతలక్ష్మి, హస్మతార, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయాలి: బీఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కేంద్రంలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గుదే రాజారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారాజురు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ లేని కారణంగా పలువురు మహిళలు, వృద్ధులు అకాల మరణానికి గురవుతున్నారని, ఇటీవల ఒక జర్నలిస్టు కూడా జిల్లా ఆసుపత్రిలో మృత్యువుతో గంటల తరబడి పోరాడి మరణించారని ఆయన గుర్తు చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మేకల ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పేదవానికి ప్రభుత్వ వైద్యశాలే దేవాలయం లాంటిదనీ, బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో చిన్న వ్యాధితో సామాన్యులు వెళితే గుంటూరు జనరల్ హాస్పటల్ కు రిఫర్ చేయడం జరుగుతున్నదనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు డా. చార్వాక, ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ కార్యదర్శి కాగిత కోటేశ్వరరావు, రెబలేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దినకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి దోనేపూడి రవి, బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఏపూరి జోసెఫ్, నల్లమోతు శామ్యూల్ జాన్సన్, కోప్పూరి రాజారావు, పాలపర్తి సంతమ్మ, బహుజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శీలం రోజన్ బాబు, ధోనిపూడి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో ప్రభుత్వం తరపున జరిగే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని నల్లమోతువారి పాలెం ఎంపీటీసీ సభ్యులు, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు గోపాల్ శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ పశువులకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు పాల దిగుబడి పెరిగేందుకు రైతులకు అనేక అమూల్యమైన విషయాలపై అవగాహన కల్పించడం సంతోషదాయకని కొనియాడారు అనంతరం పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాసరావు, మండల వైద్యాధికారులు షేక్ అన్సారీ,యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, మునిపల్లే చిన్న,గరిగంటి శ్రీనివాసరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్

అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రొటేరియన్ మరియు విశ్రాంత పోష్టుమాష్టారు మలాది శ్రీనివాసరావు స్టడీ మెటీరియల్‌ను అందించారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది జరగనున్న పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించే విద్యార్థులకు వరుసగా రూ.5000, రూ.3000 నగదు బహుమతులు అందజేస్తానని మలాది శ్రీనివాసరావు ప్రకటించారు. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు సాధించేందుకు ఈ స్టడీ మెటీరియల్ చదవడం ద్వారా విద్యార్థులు విజయాన్ని అందుకోవచ్చని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. పరీక్షా సిద్ధతపై విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె. పాపారావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.వి. శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు హజరత్ ఆలీ, కుందా సుబ్బారావు, కె.ఎన్.జి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## ద్విచక్రవాహనదారులంతా హెల్మెట్ ధరించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రయాణాలు చేయాలని జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ టి. కె . పరంధామ రెడ్డి అన్నారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం బాపట్లలోని శ్రీ చైతన్య కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు హైవే రోడ్లపై ఏ విధంగా డ్రైవ్ చేయాలో అనే అంశాలపై కళాశాలలోని డ్రైవర్లకు విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు. విద్యార్థిని విద్యార్థులతో రోడ్డు భద్రత వారోత్సవాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పత్తిపాటి. మోహన్ రావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ అర్జీలపై విచారణ చేపట్టిన ఆర్డీవో

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దాఖలైన అర్జీలను క్షేత్రస్థాయి విచారణ జరిపిన అనంతరమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అద్దంకి ఆర్డీవో. కె. లక్ష్మీప్రసన్న అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు దాఖలైన అర్జీల ఆధారంగా పట్టణంలోని పాత రెవిన్యూ కార్యాలయం, ఆటోనగర్, రామాయపాలెం గ్రామాల్లో ఆమె మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. అర్జీదారులతో మాట్లాడారు. పాత రెవిన్యూ కార్యాలయం వద్ద స్థలం విషయమై వృద్ధురాలిని విచారించారు. ఆటోనగర్ ప్లాటు పొందిన లబ్దిదారు నేటికీ నిర్మాణం చేసుకోకపోవటంతో ఆక్రమణకు గురైందని అధికారులు గుర్తించారు. బాదితుడికి ప్రత్యామ్నాయం కల్పించాలని తహసీల్దార్ కు సూచించారు. రామాయపాలెం వద్ద దారి సమస్యను ఇరు పక్షాల వారి సమక్షంలో విచారించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ జీ. శ్రీచరణ్, సర్వేయర్లు శ్రీలక్ష్మి, శ్రీనివాసరావు, వీఆర్వో భాషా, ప్రసన్న, స్థానికులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com ప్రకాశం మార్కాపురం బాపట్ల
PRAKASAM MARKAPURAM BAPATLA





## కలెక్టర్ రాజాబాబు అభినందనల వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ సమ్మరీ (ఎస్.ఐ.ఆర్)-2026లో ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజా బాబుకు ప్రత్యేక అవార్డు దక్కింది. ఓటర్ల మ్యాపింగ్‌లో సాధించిన పురోగతికిగాను బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్స్ -2025కు ఎంపిక చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం తెలిపింది. 2002 ఎస్.ఐ.ఆర్ డేటాతో 2026 ఎస్.ఐ.ఆర్ డేటాను సరిపోల్చటంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 25వ తేదీన విజయవాడలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కలెక్టర్ అందుకోనున్నారు. ఈ సందర్భంగా డిఆర్వో ఓబులేసు, పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు కలెక్టర్ రాజాబాబుకు పుష్ప గుచ్చాలు అందజేసిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా హోటల్ అసోసియేషన్ సభ్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును ప్రకాశం జిల్లా హోటల్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రధానంగా హోటల్స్, లాడ్జి వాళ్ళు చేయుచున్న వ్యాపారాలు గురించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎస్పీను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు మర్రిపూడి శ్రీనివాసులు, సెక్రటరీ కోవూరి నాగేశ్వరరావు, ట్రెజరర్ బత్తిన మహేష్, స్టేట్ ఈసి సభ్యులు పి.వెంకటరావు, అజంతా హరి, జాయింట్ సెక్రటరీ ఎస్‌కె మీరావలి, శ్రీ తేజ డైరీ జి.గురువీర్, బిలాల్ లియా కత్, వర్మ చిన్న, తదితరులు కలిశారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై కఠిన చర్యలు: ఎస్ఐ

కొరిశపాడు మేజర్‌న్యూస్: మేదరమెట్ల మేజర్ పంచాయతీ మరియు పరిసర ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై షేక్ మహమ్మద్ రఫీ హెచ్చరించారు ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మేదరమెట్ల పరిసర ప్రాంతాలలో మద్యం సేవిస్తున్న బహిరంగ ప్రదేశాలను పోలీసులు గుర్తించారు మద్యం సీసాలను ప్లాస్టిక్ బాటిల్స్‌ను పంచాయతీ సిబ్బంది సహకారంతో ఏరి వేయించి పరిసరాలను శుభ్రం చేశారు ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపడతామని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు



# రాష్ట్ర పండుగగా వాసవీకన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

పూర్ణకుంభంతో ఎమ్మెల్యే సాంబన్నకు స్వాగతం పలికిన వేదపండితులు

పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి - ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం







మార్టూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకోవడం గర్వకారణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మార్టూరులోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయానికి వచ్చిన ఆయనకు ఆర్యవైశ్య ప్రముఖులు ఘనస్వాగతం పలికారు. వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీవాసవీకన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే ఏలూరి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి త్యాగం, ధర్మనిష్ఠ, స్త్రీ గౌరవ పరిరక్షణ గుణాలు సమాజానికి శాశ్వత ఆదర్శమని పేర్కొన్నారు. వాసవి కన్యకాపరమేశ్వరి చరిత్ర భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఆర్యవైశ్య సమాజానికి ధర్మం, సత్యం, త్యాగానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ధర్మాన్ని కాపాడేందుకు వాసవి దేవి తనతో పాటు 102మంది ఆర్యవైశ్య కన్యలతో అగ్నిప్రవేశం చేసిన సంఘటన ప్రపంచ చరిత్రలోనే అపూర్వమని తెలిపారు. ఆర్య వైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు భరోసా ఇచ్చారు. సామాజిక సమరసత, ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. వాసవి దేవి సందేశాన్ని యువత ఆచరణలో పెట్టుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్టూరు వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిడికిటివానిపల్లి సచివాలయంలో ఎంపిడివో తనిఖీ

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: సిబ్బందికి హెచ్చరిక






పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పిడికిటివానిపల్లి గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో మరియదాసు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ రికార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. యూఎఫ్ఎస్ సర్వేలు, ఈ-కేవైసీ, ఎంబీయు ప్రక్రియలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. వీటిలో వెనుకబడితే సహించేది లేదని, వెంటనే పురోగతి చూపాలని స్పష్టం చేశారు. పారిశుధ్యంపై దృష్టి పెట్టి గ్రామంలో పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని, వీధులు శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రవర్తన ముఖ్యం ప్రజలతో సచివాలయ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. గ్రామస్తులకు స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు ఎలా చేయాలో ఎంపీడీవో స్వయంగా వివరించారు. డిజిటల్ సేవల వినియోగం వల్ల సమయం ఆదా అవుతుందని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన పశువుల షెడ్డు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి సచివాలయం కార్యదర్శి, సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో అక్రమణలు తొలగింపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి పంచాయతీ పరిధిలో రోడ్డుకి ఇరువైపులా దుకాణదారులు ఆక్రమించుకుని రోడ్డుమీదకి రావటంతో ఈ రహదారులు ప్రమాదకరంగా మారడంతో డిపిఓ ఆదేశాలు మేరకు పంచా యతీ కార్యదర్శి మంగళవారం తొలగింపు కార్యక్రమం చేపట్టారు. మళ్లీ ఎవరైనా మీ స్థలం సామాగ్రి పెట్టుకుని అమ్మకాలు చేపట్టాలి తప్ప రోడ్డుకి ఆక్రమించడం సిలిండర్లు పెట్టడం యాపిల్ పెట్టిలు మిల్క్ పెట్టిలు పెట్టి వాటిపై అమ్మకాలు చేపట్టడం వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన దుకాణాలకు హెచ్చరించారు. మళ్లీ ఎవరైనా రోడ్డుకి మీద ఆక్రమించుకొని అమ్మకాలు చేయబడితే వారిపై ముందుగా నోటీసులు ఇచ్చిచర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి అంజనీకుమార్ తెలిపారు.

## పైడిపాడులో పశు వైద్య శిబిరం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కామేపల్లి పశు వైద్యశాల పరిధిలో ఉన్న పైడిపాడు గ్రామంలో పశు వైద్య శిబిరం మంగళవారం పశువైద్యాధికారి స్వాతి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 19 తేదీ నుంచి 31వ తేదీ వరకూ ఈ పరిధిలో ఉన్న గ్రామాలలో పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు మరోసారి స్వాతి గుర్తు చేశారు. అయితే గొర్రెలకు మేకలకు దూడలకు నట్టల నివారణ మందు తాగించడం, గర్భకోస వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

## రబీలో వేసిన పంట నమోదు తప్పనిసరి



కురిచేడు, మేజర్‌న్యూస్:రబీ సీజన్లో వేసినటువంటి ప్రతి పంట తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు దర్శి, కె.బాలాజీ నాయక్ మంగళవారం కులం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరై రైతులతో తెలిపారు. కురిచేడు మండలంలోని పడమర నాయుడుపాలెం, ముష్ట గంగవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసినటువంటి వరి నారుమళ్ళను,వరి, మిరప, మొక్కజొన్న పంటలను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొనటువంటి రైతులు మీ పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించు కోవలెను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి పి.రవికాంత్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సౌమ్యలత, యంపిఇఓ వెంకటేష్, గ్రామంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందించాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల

సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సమర్థంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఐదు మండలాలు విడిపోయిన తర్వాత జిల్లాలో 351 గ్రామపంచాయతీలు ఉండగా 11.25 లక్షల జనాభా ఉన్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 2,95,495 గృహాలు ఉన్నాయని, ఒక లక్ష 26 వేల 122 గృహాలకు కుళాయి కనెక్షన్ ఇచ్చామన్నారు. మరో ఒక లక్ష 28,873 గృహాలకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అమృతధారా పథకం కింద నీటి సరఫరా కొరకు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి 55 లీటర్ల పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేయాలని ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రస్తుతం జల జీవన్ మిషన్ కింద రూ.159.88 కోట్లతో 619 పనులు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ప్రస్తుతం రూ.93.83 కోట్లతో 248 పనులు మాత్రమే చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా బ్యాంకులకు జిల్లా పరిషత్ నుంచి రూ.4.39 కోట్లు నిధులు రావాల్సి ఉందని, తక్షణమే విడుదల చేయాలని సూచించారు. తాగునీటి ట్యాంకులు, చెరువులు, నీటిని శుద్ధి చేసే ట్రీట్మెంట్ ప్లాంట్ల వద్ద తాగునీటి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డి ఆర్ డి ఏ పి డి బి సింగయ్య, గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో కృష్ణ, డ్వామా ఏపిడి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.





## ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్ ఆవిష్కరణ

నిజాంపట్నం, మేజర్న్యూస్: జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం సౌజన్యంతో ఈ నెల 19వ తేదీ నుండి 31 వ తేదీ వరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లను ఆవిష్కరిస్తూ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానిసత్యప్రసాద్ ఆదేశాల మేరకు మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సూచనలతో మండలంలోని అముదాలపల్లి గ్రామంలో మంగళవారం నిజాంపట్నం పశు వైద్యాధికారి షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో స్థానిక పెద్దలతో కలిసి ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు పశువైద్యాధికారి కరిముల్లా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నర్రా కృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు పందరబోయిన శ్రీనివాసరావు, గోపాలమిత్ర మరక శివశంకరరావు, పశుపోషకులు బాజీ గ్రామస్తులు పాల్గొన్నారు.





## పంట నమోదుతో పాటు ఈకెవైసి తప్పనిసరి



కర్లపాలెం, మేజర్న్యూస్: కర్లపాలెం మండలం బోలయపాలెం , చింతాయ పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఈ రబీ సీజన్ కు సంబంధించిన పంట నమోదుతో పాటు ఈ కె వై సి కూడా తప్పనిసరిగా చేయించు కోవాలని సూచించారు. పంట నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండడానికి పంట నమోదు మొదట్లో, గ్రామ వ్యవసాయ సహాయకులు పంట నమోదు చేసిన రైతులు ఈ కె వై సి వేసిన తర్వాత వారి మొబైల్ కు మెసేజ్ వచ్చేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ వ్యవసాయ సిబ్బందిని నమోదు చేసిన తర్వాత వారి వివరాలు మెసేజ్ చూసుకొని, అవసరమైతే సిబ్బందిని సంప్రదించి సరిచేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి, స్వాతి, రైతులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి: సిపిఎం

బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల మండలంలోని కొండ్రు బొట్లు వారి పాలెంలో మంగళవారం ఉపాధి హామీ చట్టం పై అవగాహన కల్పిస్తూ సీపీఎం పార్టీ ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా ఇక్కడ కూడా ప్రచారం చేసారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కృష్ణమోహన్, జిల్లా నాయకులు కె శరత్ మాట్లాడుతూ 2006 సంవత్సరం లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను వామపక్షాల ఒత్తిడి తో తీసుకు వచ్చారని ఈ చట్టం లో పని హక్కు గ్యారెంటీ ఉందని, రాష్ట్ర ప్రభుత్వాలు కు 10/ శాతం నిధులు నుండి 40/ శాతం కు పెంచారని, ఇది రాష్ట్రాల పైన బారం పడుతుందని, కూలీలు కు పని కల్పించడానికి బారం అవుతుందని అన్నారు, మహాత్ముడు గాంధీ పేరు తిసివేయడం అంటే దేశ ప్రజలు ను అవమానించడమేనని , కొత్తగా తీసుకు వచ్చిన చట్టం లో ఫేస్ యాప్ పెట్టారని, రెండు పూటలా పని పెట్టారని, మెట్ లు కు ప్రోత్సాహం తీసివేశారని, టెంట్లు, మెడికల్ కిట్లు, ఇతర సదుపాయాలు తీసివేసారని ఇదంతా భవిష్యత్ లో ఉపాధి హామీ చట్టం ను ఎత్తివేయాడాని వేసిన పథకం అని అన్నారు, వెంటనే కొత్త ఉపాధి పథకాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను అమలు చేసి సంవత్సరానికి 200 పని దినాలు పెంచాలని, రోజు కూలీ 600/ రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమం లో ఆ గ్రామంలో వ్యవసాయ కూలీలు మెట్లు పాల్గోన్నారు

## వాసవి అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేత

రేపల్లె మేజర్న్యూస్: శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ మంగళవారం శ్రీ వాసవి అమ్మవారి ఆత్మ



పర్పన దినోత్సవ సందర్భంగా పట్టణం లోని శ్రీ కన్యక పరమేశ్వరి ఆర్యవైశ్య వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమం లో ఆలపాటి వేణు గోపాల్‌రావు, పాండురంగరావు, వేమూ రి వెంకటేశ్వరరావు, నంబూరు సత్య ప్రసాద్, ఆకుల సా యి, కాళేపల్లి హారిక, గౌరీ రాంకుమారి, సత్యవతి పాల్గొన్నారు.

## 26న అంబేద్కర్ ఉత్సవాలు అధికారకంగా నిర్వహించాలి

◆ దళిత నేత నీలం నాగేంద్రరావు



ఒంగోలు, మేజర్న్యూస్: ఈనెల 26న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను స్మరిస్తూ రిపబ్లిక్ డే ఉత్సవాలు అధికారకంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నేలం నాగేందర్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం నవంబర్ 26వ తారీఖున అధికారికంగా జరిపిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వ తారీఖున మాత్రం రాజ్యాంగ నిర్మాతను విస్మరించి రిపబ్లిక్ డే పేరుట ఉత్సవాలు జరపటం మనువాదం అన్నారు 1949 నవంబర్ 26వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచనా కమిటీ చైర్మన్గా అప్పటి ప్రధానమంత్రి నెహ్రూ తదితరులకు భారత రాజ్యాంగాన్ని అందించగా ఆరోజే ఆమోదించారన్నారు దాన్ని అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం గా ప్రభుత్వం గుర్తించిందన్నారు. జనవరి 26వ తారీఖున కూడా అంబేద్కర్ పేరుతో రిపబ్లిక్ డే ఉత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాలకి ఆదేశాలు ఇవ్వాలని నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ధారా అంజయ్య, కాకుమాను రవి, కంకణాల గోపికృష్ణ, దళిత సంఘాలు ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ పత్రా బంగారం, తదితరులు ఉన్నారు.

## రోడ్డును పగులగొట్టారు.. పట్టించుకోవడం మానేశారు



బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల పట్టణంలోని చీరాల నుండి బాపట్ల పాత బస్టాండ్ కి వెళ్లేదారిలో మూడు థియేటర్ సెంటర్ ఎదురుగా వన్ వే ట్రాఫిక్ నందు మరమత్తుల నిమిత్తం పగలగొట్టినటువంటి పైపును సుమారు నెలల నుంచి అలాగే ఉన్న పెద్దపెద్ద వాహనాలు అన్ని చీరాల నుంచి బాపట్ల వైపు వచ్చే మార్గం కావడంవల్ల అటువైపు నుంచే వచ్చే వాహనాల రాకపోకలు బాగా ఇబ్బంది కరంగా ఉండటంతో ఆ వార్డు ప్రజలు కనీసం మున్సిపాలిటీ వారు కూడా మరమ్మత్తుల గురించి పట్టించుకోవటం లేదని ప్రజలు వారి బాధని చెప్పుకుంటున్నారు. కావున తగు సంబంధిత అధికారులు స్పందించి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని అవార్డు ప్రజలు కోరుతున్నారు.

# కయ్యాల సింగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే ఏలూరి

ఇంకొల్లు, మేజర్న్యూస్: ఇంకొల్లు మండలం నాగండ్ల గ్రామంలో ఇటీవల జరిగిన ఘర్షణలో గాయాలపాలైన వారిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు. ఈ సందర్భంగా కయ్యాల సింగయ్య ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల వివరాలను పరిశీలించి తగిన చికిత్స అందేలా సూచించారు. ఇద్దరు మహిళల మధ్య జరిగిన సాధారణ సంభాషణ వల్ల ఈ ఘటన చోటు చేసుకుందని, దీనికి రాజకీయాలు లేదా కులాలకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణాన్ని దూరం చేసుకోవద్దని, గ్రామంలో శాంతి సౌహార్ద్రాలే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. తమకు ఉన్న అభ్యంతరాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తామని, వాటిని పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని





గ్రామస్తులు కోరారు. మీరు చెప్పిన విధంగానే నడుచుకుంటామని తెలిపారు. గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. గతంలో అన్నదమ్ముల్లా కలిసి ఉన్న విధంగానే ఇకముందూ ఐక్యంగా ఉంటామని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, బీసీ సెల్ పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు శివరాత్రి శ్రీనివాసరావు, బీసీ సెల్ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి వడ్లమూడి సాంబయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు హనుమంతరావు, వీరగంధం శ్రీనివాసరావు, కట్టా భూషయ్య, చెరుకూరు రమేష్ సర్పంచ్ కంచుగంటి పద్మ తదితరులు పాల్గొన్నారు.